ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం | 18 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5

# నేడు జిల్లాకు మంత్రులు

### భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరు

### ఏర్పాట్లను పరిశీలించిన అసెం బ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి) భూ భారతి చట్టం అవగాహన సదస్సులో భాగంగా రాష్ట్ర రెవె న్యూ, గృహనిర్మాణ, సమాచా ర పౌర సంబంధాల శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క నేడు జిల్లాకు రానున్నారు. కొత్త గా ఏర్పడిన భోరజ్ మం డంలం పూసాయిలో పైలెట్ ప్రాజెక్ట్ కింద కొత్త రెవెన్యూ చ ట్టాలపై అవగాహనా సదస్సు నిరర్వహించనున్నారు. ఈ సం దర్భంగా అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి గు రువారం పూసాయిలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. కాంగ్రెస్ శ్రేణు లు, ..మిగతా 2లో

# భూ భారతి చట్టం రైతుల చుట్టం

### భూమి హక్కులు భద్రం- భూ సమస్యల సత్వర పరిష్కారం

### రైతుల మేలు కోసం ప్రజాపాలనలో చారిత్రక మార్పు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి) భూ భారతి చట్టం రైతులకు ఓ చుట్టం లాంటిదని, భూమి హ క్కులు భద్రంగా ఉంటాయని, భూ సమస్యల సత్వర పరిష్కా రం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్మాత్మకంగా భూ భారతి చ ట్టంను అమలు లోకి తెచ్చింద ని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. భూ భా రతి చట్టం అమలు పై జిల్లా లోని భీంపూర్ మండలంలో గు రువారం భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్ర మాన్ని జయ, జయ జయ హే తెలంగాణ పాట తో జిల్లా కలె క్టర్ రాజర్షి షా ప్రారంభించారు.ఈ సందర్భంగా భూ భారతి అ వగాహన సదస్సు కార్యక్రమం లో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆ ర్ చట్టం పై తహసిల్దార్ ప్రియ గ్రామస్తులకు అవగాహన క ల్పించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు భూ భారతి చట్టం పై సందేహాలను కలెక్టర్ కు వివరించిన అనంతరం త హసిల్దార్ వారి సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి మాట్లాడు తూ భూ భారతి చట్టం పై గ్రా మస్తులు అందరికీ తెలుసుండా లని , అవగాహన కార్యక్రమాల ను సద్వినియోగం చేసుకోవాల ని అన్నారు.

#### భూ భారతి కీలకాంశాలు

ధరణి స్థానం లో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రే షన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యా ప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కా రం, వారసత్వంగా వచ్చిన భూ ములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచా రణ, భూమి హక్కులు ఏ వి దంగా సంక్రమించిన మ్యుటేష న్ చేసి రికార్డులలో నమోదు, పాసుపుస్తకాలలో భూమి ప టం, భూ సమస్యల పరిష్కా రానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, భూదార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవ సాయేతర భూములకు హక్కు ల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవె న్యూ రికార్డుల నిర్వహణ, మో సపూరితనంగా హక్కుల రికా ర్డులు మార్చి ఎవరైనా ప్రభు త్వ భూదాన్, అసైన్డ్, ఎండో మెంట్, వక్ఫ్ భూములకు ప ట్టాలు పొందితే రద్దు చేసే అధి కారాలు ఉంటాయని అన్నారు. భూ భారతి' నూతన ఆర్. ఓ. ఆర్ చట్టం భూ వివాదాల పరి ష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని, ఎలాంటి వివా దాలకు తావు లేకుండా రైతు లకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్ర భుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆ ర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులు బాటు కల్పించే భూ భారతి చట్టం పై అవగాహనను కల్పిం చుకొని పూర్తి స్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలని రైతు లకు ..మిగతా 2లో



### విద్యార్థులు పోటీపడే తత్వాన్ని

# అలవర్చుకోవాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి) విద్యార్థులు పోటీ పడే తత్వా న్ని అలవర్చుకొని అన్ని రంగా ల్లో రాణించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచిం చారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని హెచ్ కే జే ఎన్ పంక్షన్ హాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యానువల్, కల్చర ల్ , స్పోర్ట్స్ డే ప్రోగ్రాం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిథ గా పా ల్గొని మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాల వైపు నడవాలని పే ర్కొన్నారు. కష్టపడి చదివితే అనుకున్న సులువుగా సాధిం చవచ్చని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పే ర్కొన్నారు.మారుతున్న కాలాని కి అనుగుణంగా ..మిగతా 2లో

# సెర్ప్‌లో బదిలీలు-జీవో విడుదల

### విద్యార్థుల ఏకరూప దుస్తులు నాణ్యత గా ఉండాలి

### మహిళా సంఘ సభ్యుల జీవ న శైలికితోడ్పాటు అందించాలి

### వరి కొనుగోలు కేంద్రాలను మ హిళా సంఘాలకు ఇవ్వాలి

### రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్మాణాధికారి (సేర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలోని 32 జి ల్లాలలో పనిచేస్తున్న సెర్ప్ ఉ ద్యోగులకు స్థానచలనం కల్పిం చాలని ప్రభుత్వం నిర్ణయించిం ది. వచ్చి మే నెలలో 100% ఉ ద్యోగులకు బదిలీ చేయడానికి గురువారం సాయంత్రం ప్రభు త్వం జీవో విడుదల చేసింది. సెర్పులో పనిచేసే ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన జీవోను విడుదల చేసినట్లు సేర్ప్ సీఈవో రాష్ట్ర పేదరిక ని ర్మూలన సంస్థ ముఖ్య కార్య నిర్వహణాధికారి దివ్య దేవ రాజన్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం తెలంగాణ రా ష్ట్రంలోని 32 జిల్లాలోని ఏపీ ఎం లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వా రా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సేర్ప్ సిబ్బంది ప్రస్తుతము ఉన్నచోట పూర్తి పారదర్శక త తో విధులు ..మిగతా 2లో



### రాష్ట్ర గవర్నర్‌ని కలిసిన పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ గురువారం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ ని మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాం తాలలోని సివిల్ కేసులు పరి ష్కరించే అధికారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారు లకే ఉండా లని, రాష్ట్ర గిరిజన సలహా మండలి సమావేశం జరపాల ని కోరారు. ఐటిడిఏ గవర్నింగ్ బాడీ సమావేశాలు జరుపేందు కు రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేయాలని కో రారు.ఎంపీ నగేష్ తో సార్ మే డి మేస్త్రం దుర్గు, పెందూరి గో పి, పెందూరి ప్రభాకర్, కు%శీ%రం విట్టల్ రావ్, అరక వసంత రావు, జమీర్ తదితరులు పా ల్గొన్నారు.

# మే 1 నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**సమ్మర్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరణ**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** వచ్చే మే 1వ తేదీ నుండి 31 వరకు వేసవి క్రీడా శిక్షణా శిబి రాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా గురువారం జిల్లా కలె క్టర్ రాజర్షి షా కలెక్టరేట్ ఛాం బర్ లో వేసవి శిక్షణ శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా రా ష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో గ్రామీ ణ ప్రాంతాలలో వచ్చే నెల మే 1 నుండి మే 31, 2025వరకు 6 నుండి 14 సంవత్సరాలలో పు వయస్సు కలిగిన బాల బా లికలకు, యువతకు వివిధ క్రీ డలలో వేసవి క్రీడా శిక్షణ శిభి రాల ను నిర్వహించడం జరు గుతుందన్నారు.మే 1 నుండి 31 వరకు ప్రతి రోజు ఉదయం 6.00గంటల నుండి 8.00 గం టల వరకు, సాయంత్రం 5.00 గంటల నుండి 7.00గంటల వ రకు ఆయా వివిధ రకాల క్రీడ లలో నిర్వాహకులు శిక్షణ ఇ స్తారని అన్నారు. ఈ సందర్భం గా క్రీడా సామాగ్రిని కలెక్టర్ శిక్ష ణ నిర్వాహకులకు అందించా రు. క్రీడా శిభిరాల నిర్వహాకు లు/కోచ్ లు వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని తమ తమ శిక్షణ శిభిరము వద్ద తగు ఏ ర్పాట్లు చేయాలని సూచించా రు. తాగు నీటి సౌకర్యాన్ని క ల్పించి, ఓ.ఆర్.యస్., ప్యాకె ట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వేసవి సెలవుల్లో పి ల్లలు తమ సమయాన్ని వృదా చేయకుండా శిక్షణ శిభిరాలకు హాజరై వారి ప్రతిభను వెలికి తీ సి సానబెట్టిందుకే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ శిభిరాలను ని ర్వహిస్తుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను శిభిరాలకు పం పి సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు. ఆసక్తి గల వా రు గూగుల్ ఫాం ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఇంట ర్మీడియెట్ అధికారి గణేష్, పా ర్థసారథి, డీఈఓ శ్రీనివాస్, కొచ్ నిర్వాహకులు, తదితరులు పా ల్గొన్నారు.

## విద్యార్థులు పోటీపడే తత్వాన్ని అలవర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

నడుచుకోవా లని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుం దని అన్నారు. విద్యార్థులకు అ త్యాధునిక టెక్నాలజీతో విద్యా బోధనను అందించేందుకు కృ షి చేస్తోందని పేర్కొన్నారు. ప్ర తి ఒక్కరూ శ్రద్ధగా చదువుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సా ధించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్ మనోహర్, డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ టి ప్రతాప్ సిం గ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సా యి ప్రసాద్, అధ్యాపకులు డా క్టర్ రాణి, డాక్టర్ అనిత, షేక్ ముజీబ్, స్వామి, చంద్రశేఖర్, డాక్టర్ రవీందర్, కరుణాకర్, శ్రీకాంత్, పెంటన్న,డాక్టర్ కిషన్, తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్ తదితరులు పా ల్గొన్నారు.

## నేడు జిల్లాకు మంత్రులు

మొదటి పేజీ తరువాయి...

అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చా రు. పూసాయి గ్రామ ప్రజలు కా ర్యక్రమంలో పాల్గొని తమ స మస్యలు తెలియ చేయాలని కోరారు.అలాగే ప్రసిద్ధ పుణ్యక్షే త్రం పూసాయి ఎల్లమ్మ తల్లి ఆ లయాన్ని కూడా మంత్రులు సందర్శించ నున్నారని తెలిపా రు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అ ధ్యక్షులు గుడిపల్లి నగేష్,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్, సం ద నర్సింగ్,ఆవుల వెంకన్న, గం ద్రత్ రాజన్న, భూమన్న, దర్శ నాల లక్ష్మణ్, షేక్ ఇమ్రాన్, మున్సిపల్ కో. ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్, నాయకులు దొగ్గలి రాజేశ్వర్, బూర్ల శంకరయ్య,ఎం.ఏ షకీల్, దాసరి ఆశన్న,బొమ్మకంటి రమే ష్, కొండూరి రవి, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నా రు.



## భూ భారతి చట్టం రైతుల చుట్టం

మొదటి పేజీ తరువాయి...

సూచించారు.ఈ సదస్సు లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్ డి ఓ వినోద్ కుమా ర్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, తహసిల్దార్ ప్రియ, ప్రత్యేక అ ధికారి కిసాన్, డిఏఓ శ్రీదర్ స్వామి, మండల కన్వీనర్ అశోక్, మాజీ సర్పంచ్ లింబా జి, రైతులు తదితరులు పాల్గొ న్నారు.

## సెర్ప్‌లో బదిలీలు-జీవో విడుదల

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించాలని, ప్యాడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మానిటరింగ్ చేస్తూ మహిళా సంఘాల చేత కనుగొను కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్ర భుత్వ పాఠశాలలో చదువు కునే విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు నాణ్యత గా కుట్టించవలసిన బాధ్యత సి బ్బందిపై ఉందని అన్నారు. సిబ్బంది ఎక్కడ కూడా నిర్ల క్ష్యం చేయకుండా ఇష్టపడి, కష్ట పడి పని చేసి ఈ లక్ష్యాన్ని సా ధించాలని సీఈవో దివ్య దేవ రాజన్ ఐకెపి ఏపీఎంలను కో రారు. ప్రభుత్వ పాఠశాలలో కుట్టించిన బట్టలకు సంబంధిం చిన డబ్బులను రాష్ట్ర ప్రభు త్వంతో మాట్లాడి మంజూరు చేయించడం జరిగిందని, ఆ వచ్చిన డబ్బుని కూడా జిల్లా సమైక్య నుంచి మండల సమై క్యకు డబ్బులు పంపిణీ చేయ డం జరిగిందని, డబ్బులు ఏ మహిళా సంఘం సభ్యులు బ ట్టలు కుట్టిన మహిళలకి ఈ డబ్బులు వెళ్లాలని డబ్బులు ఇచ్చే క్రమంలో పూర్తి పారదర్శ కంగా మహిళా సంఘ సభ్యు లకు మాత్రమే అందాలని అ న్నారు. ప్రతి యూనిఫామ్ కు 75 రూపాయల చొప్పున డ బ్బులు విడుదల చేయడం జరి గిందని, మొదటి విడత 50 రూపాయలు, రెండవ విడత 25 రూపాయలు జిల్లా సమైక్య విడుదల చేయడం జరిగిందని. విడుదల చేసిన డబ్బులు వెం టనే ఏకరూపు దుస్తులు కట్టిన మహిళా సంఘాలకు అకౌంట్ పే చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు.బట్టలు కుట్టే ముందు ప్రతి పాఠశాలకు మహిళా సం ఘం టైలర్లను తీసుకెళ్లి బట్టల కొలతలను సక్రమంగా తీసుకు నేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రేపటి రోజు మహిళా సంఘాలు చాలా మంచి బట్ట లు కొడుతున్నారని పేరు తీసు కురావాలని సిబ్బందిని కోరా రు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మీద ఉన్న నమ్మకం తో వరి ధాన్య కొను కేంద్రాలను 50% మహిళా సంఘాలకు కే టాయించాలని, కేటాయించిన కేంద్రాలలో పారదర్శకంగా కొ నుగొలు నిర్వహించి ఐకెపి ద్వా రా కేంద్రాలను ఏర్పాటు చేయా లని అన్నారు. కనుగొలు కేంద్రా లను ఆదనంగా సేవా రుసు ము అందించే అంశాన్ని పరిశీ లిస్తున్నామని రాజీవ్ యువ వికాసంలో భాగంగా మండలా నికి ఒక సంఘం ఎంటర్ ప్లే న్యూర్ ని గుర్తించి వారికి ఆద నంగా సిబ్సిడి రుణం ఇచ్చే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని అన్నారు. సెర్ప్ సమస్త పేద నిరుపేదల మహిళా సం ఘ సభ్యుల అభివృద్ధి కోసం ప నిచేస్తుందని, ప్రతి ఒక్క సిబ్బం ది పేదలను, నిరుపేద మహిళ లను దృష్టిలో పెట్టుకొని వారికి ఆదాయం వచ్చే విధంగా జీవ నోపాదులు కల్పించాలని కోరా రు. స్వయం సహాయక సంఘం లో ఉన్న మహిళలకు వారి కు టుంబ సభ్యులకు, పిల్లలకు రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి రుణాలుమం జూరు కోసం దరఖాస్తు చేయిం చాలని అన్నారు. గ్రామీణ ప్రాం తాలలోని పేద, నిరుపేద మహి ళలకు స్వయం ఉపాధి జీవన పాది కల్పించవలసిన గురతర బాధ్యత ఏపీఎం, సీసీలపై సి బ్బందిపై ఉందని అన్నారు. ఏక రూప దుస్తులు కుదుతున్న మహిళా సంఘాల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాల ని అన్నారు. సేర్ప్ ఉద్యోగులు పని చేస్తున్న చోట వారి యొ క్క పనితీరును బట్టి వారికి కో రుకున్నచోట ఉద్యోగం కోసం పోస్టింగ్ కూడా ఇస్తామని, ఎ వరు అవుతే సక్రమంగా పని చేయని వారికి అవకతలకు పాల్పడితే వారికి పనిష్మెంట్ కింద అనుకున్న చోట పోస్టింగ్ ఇవ్వడం కుదరదని స్పష్టం చే శారు. ప్రతి ఒక్క ఉద్యోగి వివో ఏ నుంచి ఏ పిడి వరకు పారద ర్శకంగా విధులు నిర్వహించా లని పేదరిక నిర్మూలన సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సీఈవో దివ్య దేవరాజన్ సేర్ప్ ఉద్యోగులను కోరారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో సీఈఓ దివ్య దేవరాజన్, సేర్ప్ నాన్ ఫామ్ డైరెక్టర్ డేవిడ్, తెలం గాణ రాష్ట్రంలోని 32 జిల్లాల లో విధులు నిర్వహిస్తున్న ఏపీ ఎంలు తదితరులు పాల్గొన్నా రు.



## అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షోత్సవాలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలం మాదారం అంగన్వాడీ 3 కేంద్రంలో ఏర్పాటు చేసినా పోషణ పక్షోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న సీడిపిఓ స్వరూపరాణి,ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్, ఎంపిడివో శ్రీనివాస్, మాదారం ఎస్సై సౌజన్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పేరం శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి కాపర్తి సుభాష్,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## పోషకాహారం తీసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ కుమారి**

**వాంకిడి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి)** వాంకిడి మండలం లోని చిన్నారులందరికీ పోషకాహారం తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి .కుమారి తెలిపారు. వాంకిడి మండలములోని ఇందాని గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కుమారి మాట్లాడుతూ పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పాలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంలో లోపం తలెత్తినట్లయితే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతోందో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దినేష్,యూనిసెఫ్ కో ఆర్డినేటర్ నరేష్,జిల్లా మహిళా సాధికార కేంద్రం జిల్లా సమన్వయ కర్త బి .శారద,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డో%శీ%గ్రి.ప్రవీణ్ కుమార్ ,అంగన్‌వాడీలు చంద్రకళ,లక్ష్మి, జ్యోతి,భాగ్య, సుగుణ, ఏఎన్‌ఎం కాంత,మమత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## ఇంద్రవెల్లి అమర వీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే కి ఆహ్వాన పత్రికను అందజేసిన**

**రగల్ జెండా కమి టి సభ్యులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** ఈనెల 20న ఇంద్రవెల్లి మండ ల కేంద్రంలో జరిగే అమరవీరు ల సంస్మరణ సభకు రావాలని ఖానాపూర్ నియోజకవర్గ శాస నసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని రగల్ జెండా కమిటి సభ్యు లు ఆహ్వానించారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూ ర్వకంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ని కలిసి,ఆహ్వాన పత్రికను అం దజేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం అధికారికంగా అమ రుల వీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రా ష్ట్ర నలుమూలల నుండి ఆది వాసీలు,మేధావులు,కార్మికులు, కర్షకులు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సభను వి జయవంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రగల్ జెండా కమిటి అధ్యక్షుడు తోడసం నా గోరావు, మాజీ అధ్యక్షుడు కో రెంగ సుంకటరావు, ఆదివాసీ సంఘాల నాయకులు మెస్రం నాగనాథ్, జుగ్నాక భారత్, దుర్వ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం దోహదం

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** భూ వివాదాల శాశ్వత పరి ష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చ ట్టం ఎంతగానో దోహద పడు తుందని జిల్లా కలెక్టర్ అభిలా ష అభినవ్ అన్నారు. భూ భా రతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అవగాహన కల్పించేందుకు గురువారం నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచం పాడ్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహనా సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల కు పూర్తి యాజమాన్య హక్కు లు కల్పించేలా ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని వి వరించారు. భూమి హక్కుల భ ద్రత, భూ సమస్యల వేగవంత మైన పరిష్కారానికి ఇది దోహ దపడుతుందన్నారు. రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. భూ వి వాదాల విషయంలో అప్పీల్ ప్రక్రియ ఉచిత న్యాయ సహా యం తోపాటు, ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీ ల్స్ చేసే వెసులుబాటు ఉం టుందని తెలిపారు. భూధార్ కార్డుల రూపంలో రైతులకు భూముల వివరాలు అందుబా టులో ఉంటాయని పేర్కొన్నా రు. ధరణి పోర్టల్‌లో లేని సమ స్యలకు భూభారతి చట్టం ద్వా రా పరిష్కారం లభిస్తుందని అ న్నారు. రికార్డులలో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేష న్, వారసత్వ భూముల లాంఛ నీకరణ, సాదా బైనామాల క్ర మబద్ధీకరణ వంటి అంశాలపై ఫేవర్ పెయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో రైతులకు వివరించారు.అంతకుముందు భూభారతి చట్టంపై అవగాహ న కలిగేలా జిల్లా సమాచార పౌర సంబంధాలు,సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సారధి కళాకారులు పాటల రూపంలో కళాజాత ప్రదర్శన లు నిర్వహించారు. ఈ అవగా హనా సదస్సులో అదనపు కలె క్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్, ఎం పీడీవో గజానంద్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదిత రులు పాల్గొన్నారు.

### నేరస్తులకు అనుకూలంగా మరియు నేరం చేస్తానంటూ

# సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన యువకులపై కేసు నమోదు

**ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**

**ప్రజలను భయభ్రాంతులకు గు రి చేసేలా పోస్టులు పెట్టిన వారి పై కేసులు నమోదు చేస్తాం**

**307 అయిపోయింది, 302 మి గిలింది అంటూ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టిన ముగ్గురు యు వకులు**

**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు**

**గంజాయి సేవించి ఉండడంతో ఇద్దరిపై గంజాయి కేసు కూడా నమోదు**







**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17,( ప్రజా జ్యోతి)** గత ఫిబ్రవరి 24 న ఆదిలాబా ద్ పట్టణంలోని క్రాంతి నగర్ వద్ద జరిగిన హత్య కేసుల్లో ప్ర ధాన నిందితులైన గోల్డెన్ కార్తీ క్, సిద్ధూ, సాయి లని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యకు ముందు ఈ ముగ్గురి తో పాటు ప్రస్తుతం కేసు నమో దు అయిన కొత్తూరి సాయి వ ర్ధన్, కావలే ఆశిష్, కొచ్చాడే నీ లేష్ లు ఆ హత్యను గురించి 307 అయిపోయింది నా పవర్ 302 అంటూ సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన కారణంగా ము గ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ టూ టౌన్ సిఐ కరుణాకర రావు తె లిపారు. ఈ ముగ్గురిని అరెస్టు చేస్తున్న క్రమంలో గంజాయి సే వించారని పరీక్ష చేయగా అం దులో కొత్తూరు సాయి వర్ధన్ మరియు కావలి ఆశిష్ లు గం జాయి సేవించారని నిర్ధారణ కాగా వీరిద్దరిపై గంజాయి కేసు కూడా నమోదు చేయడం జరి గిందని తెలిపారు. ఈ ముగ్గురి పై ఆదిలాబాద్ టు టౌన్ పోలీ స్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 16 6/25 తో ఐటీ ఆక్ట్ తో కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలను భయభ్రాం తులకు గురి చేసేలా మరియు బెదిరించేలా పోస్టులను పెట్టిన, కత్తులతో బెదిరించేలా పోస్టుల ను పెట్టిన వారిపై కేసుల నమో దు చేయ బడతాయని హెచ్చ రించారు. ఆదిలాబాద్ జిల్లా ప్ర జలకు ప్రశాంతమైన వాతావర ణం కల్పించేందుకు జిల్లా పోలీ స్ యంత్రాంగం అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు.

## తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన ఇద్దరిపై కేసు

**ఇచ్చోడ సీఐ ఈ భీమేష్**

**ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు**

**గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 64/25 తో కేసు నమోదు**

**సోషల్ మీడియాలో ఆయుధా లు, కత్తులు, తల్వార్ లతో పో స్టులు పెట్టిన వారిపై కేసులు**



**ఇచ్చోడ రూరల్, ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండలం లోని మ హంకాళి ఆలయం వద్ద గత బుధవారం రాత్రి సునీల్, తరు ణ్, అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇద్దరు ముండే వెంకట్, నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు తల్వార్ లతో సోషల్ మీడియాలో పోస్టుల ను పెట్టారు. ఈ తల్వార్ లతో తో దిగిన ఫోటోలు ప్రజలను భ యభ్రాంతులకు గురి చేసేలా ఉ న్నందున గుడిహత్నూర్ పోలీ స్ స్టేషన్ లో వీరిద్దరిపై క్రైమ్ నెంబర్ 64/25 తో సెక్షన్ 25 (1)(%ఖ%) ఆమ్స్ యాక్ట్, 351 (2) బిఎన్ఎస్, 67 ఆఫ్ ఐ టి యా క్ట్ సెక్షన్ల కింద కేసును నమోదు చేసినట్లు సిఐ బీమేష్ తెలిపా రు. వీరు కత్తులతో తల్వార్ లతో ఫోటోలు దిగి వాట్సాప్ లో స్టేటస్ పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశార ని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిం దని ఇచ్చోడ సీఐ ఈ భీమేష్ తెలియజేశారు. ఇలాంటి దుశ్చ ర్యలకు ఎవరైనా పాల్పడినట్ల యితే వారిపై కఠిన చర్యలు త ప్పవని హెచ్చరించారు. అదేవి ధంగా సర్కిల్ పరిధిలో ఎవరై నా కత్తులతో గాని ఆయుధా లతో గాని తల్వార్ లతో గాని ఫోటోలు దిగి సోషల్ మీడియా లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి పోస్టులు పెట్టినా వారిపై చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని తెలి పారు. ఇలాంటి దృశ్యాల కు పాల్పడకుండా యువతను త ల్లిదండ్రులు కనిపెడుతూ ఉం డాలని సూచించారు.

## మంత్రి సీతక్క పర్యటన విజయవంతం చేయండి



**బోథ్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో ఈనెల 19న రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క పర్యటించనున్నట్లు బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు వివరాలను తెలుపుతూ మండలంలోని దన్నూరు బి గ్రామ హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం సి ఆర్ ఆర్ నిధులు 3.30 కోట్లు ఇటీవల మంజూరైనట్లు పేర్కొన్నారు. దీంతో వంతెన శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు నాయకులు ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చాయి.



## కేజీబీవీలో వైద్య శిబిరం

**విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 17** నేషనల్ హెల్త్ మిషన్ అధ్వర్యంలో వీక్లీ ఐరన్ %డ%ఫోలిక్ ఆసిడ్ సప్లీమెంటేషన్ లో భాగంగా వారం వారం వ్యాధులు రాకుండావిద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి అనీమీయా రాకుండా చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంది.నేషనల్ హెల్త్ మిషన్ కింద ఒక ప్రోగ్రాం ఏర్పాటు చేసింది. అందులో భాగంగా గురువారం రోజు బజార్ హత్నూర్ వైద్యబృందం మండల కేంద్రం లో గల కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయం లో వైద్య శిభిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్యం అందించారు. వారికి తగిన మందులు, మాత్రలు ఇచ్చి సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ కే బీం రావు, ఆరోగ్య విస్తరణ అధికారి సూర్య ప్రకాష్, సూపర్వైజర్సుశీల,అనురాధ,ఉల్దా రాణి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 17,(ప్రజాజ్యోతి):** కాకతీయ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ప్రతి నెల పిల్లల బరువును తీసుకోవాలని సూచించారు. పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారము గురించి వివరించి, తల్లుల్లో రక్తహీనత నివారణకు అవసరమైన ఆహారం గురించి అవగాహన కల్పించారు. వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ, ఆశ వర్కర్ సరస్వతి, అంగన్వాడీ టీచర్ విక్టోరియా రాణి, ఆయా తిరుపతమ్మ, గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.



## మారుమూల బొడ్డిగూడ గిరిజనుని ఇంట్లో రేషన్ బియ్యం రుచి చూసిన అధికారులు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని మా రు మూల గాదిగూడ మండలం లోని బొడ్డీగూడ తండాలో ఓ గి రి జనుడి ఇంట్లో మండల అధి కారులు సన్న బియ్యం రుచి చూశారు. రేషన్ బియ్యం ల బ్ధిదారులు రాథోడ్ గణపతి, రాధాబాయి నివాసంలో గురు వారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఇటీవల రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేసిన సన్నబియ్యం భోజనం చేసి వాటి రుచి చూ శారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని గణపతి మాట్లా డుతూ ప్రభుత్వం సన్న బి య్యం పంపిణి చేయడం ఆనం దంగా ఉందన్నారు. బియ్యం వండినప్పుడు అన్నం రుచిక రంగా ఉందని, నిరంతరం సన్న బియ్యం సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి ప్రభా కర్, ఎంపిడివో ఎం. శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ (పౌరసర ఫరాల) ఏ. మధుసూదన్, విలాస్ (రెవెన్యూ), ఎంపీవో రమేష్, రేషన్ షాప్ డీలర్లు దశ రథ్, మడావి జంగు, కుర్సెంగా రేణుక, ప్రభు, గ్రామ కార్యదర్శి సలాం నాగోరావ్ లు పాల్గొన్నా రు.

### ఈ నెల 30 లోపు ఈకెవైసి చేసుకోవాలి

రేషన్ షాపుల ద్వారా కార్డుల కు రేషన్ సరుకులు అందుకుం టున్న లబ్ధిదారులు ఈనెల 30 లోపు సెల్స్ మెన్, డీలర్ ల వ ద్ద ఈ కేవైసీ చేయించు కోవాల ని నాయబ్ తహసిల్దార్ ఏ మ ధు-సూదన్ కోరారు. ఈ కేవైసీ చేసుకొని వారి పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగు తుందని, రేషన్ సరుకులు కూ డా నిలిపి వేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.



## చలో ఇంద్రవెల్లి

**నార్నూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని కొమరం భీం కాంప్లెక్స్ వద్ద శుక్రవారం చలో ఇంద్రవెల్లి ఏప్రిల్ 20 నా జరిగే ఆదివాసీ అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చెయ్యాలని మండల కేంద్రంలోని ఆదివాసీ ప్రజలు తారీలి రావలని పెందోర్ దాదిరావు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు గోడ పత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాడవి ఆనంద్ రావ్ తుడుందెబ్బ డివిజన్ ఉపాధ్యక్షుడు
మాడవి సాగర్ తుడుందెబ్బ కార్యనిర్వాహన మండల అధ్యక్షులు
ఆత్రం ప్రమేశ్వర్ తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షులు
పూసం ఈస్రు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు
మాడవి జైవంత్ తుడుందెబ్బ ప్రచార కార్యదర్శి
కనక హన్మంత్ రావ్ ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు
కొట్నాక శ్రీరం ఆదివాసీ విద్యార్థి సంఘం మండల ఉపాధ్యక్షుడు
జూగనాక భీంరావ్ ఆదివాసీ విద్యార్థి సంఘం మండల సలహాదారుడు
పెందోర్ విష్ణు పటేల్ ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రచార కార్యదర్శి

### నాలుగున్నర దశాబ్దాల తరువాత

# ఇంద్రవెల్లిలో స్వేచ్ఛా వాయువులు

**35 ఏళ్లుగా నిషేధాజ్ఞల మధ్య అమరులకు నివాలి**

**నేడు అధికారికంగా అమరుల సంస్మరణ సభ**

**హాజరు కానున్న మంత్రి సీతక్క**

**ఇంద్రవెల్లి ఘటన బాదిత కు టుంబాలకు రూ 10 లక్షల చొ ప్పున ఆర్థిక సహాయం**

**సిఎం రేవంత్ రెడ్డి చొరవ తో అమరుల స్థూపం కు మహార్దశ**

**ముస్తాబైన స్మారక స్థూపం**

**సిఎం ఆదేశాల తో పూర్తి దశకు చేరుకున్న స్మృతి వణం**

**ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** తుడుం మోతకు తరలివచ్చిన అడవిబిడ్డలపై పోలీసులు ఎ క్కుపెట్టిన తుపాకి తూటాలకు బలైన అడవిబిడ్డల త్యా గాల ను ఎట్టకేలకు రేవంత్ రెడ్డి స ర్కార్ గుర్తించింది. నాలు గున్న ర దశబ్దాల తరువాత మొదటి సారిగా ఇంద్రవెల్లి మృ తవీరు ల సంస్మరణ సభను అధికారి కంగా నిర్వహించేందు కు ఏ ర్పాట్లు చేస్తుంది. ఈనెల 20న ఇంద్రవెల్లిలోని అమర వీరుల స్తూపం వద్ద సంస్మరణ సభ ని ర్వహించనున్నారు. మొదటి సారిగా అధికారికంగా నిర్వహి స్తున్న సభకు రాష్ట్ర మంత్రి సీ తక్క హాజరు కానున్నారు. ఈ సందర్భంగా జరిగే సభా ఏర్పా ట్లను అధికార యంత్రాంగం ముమ్మురం చేసింది. బుధవా రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఒ ఖుష్బు గుప్తా, ఉట్నూర్ ఎఎస్పీకాజల్ సింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆ దివాసులు ఎదుర్కొంటున్న స మస్యలను ప్రభుత్వ దృష్టికి తీ సుకెళ్లేందు కు 1981 ఏప్రిల్ 20 న ఇంద్రవెల్లి లో అప్పటి పీపు ల్స్ వార్ అనుబంధ సంస్థ అ యిన గిరిజన రైతు కూలి సం ఘం ఇంద్రవెల్లి లో బహిరంగా సభ తలపెట్టింది. పోలీసులు సభకు అనుమతి ఇచ్చినట్టే ఇ చ్చి చివరి క్షణాలలో రద్దు చే సింది. సభ అనుమతి రద్దు వి షయం తెలియని ఆదివాసు లు తండోప తండాలుగా పెద్ద ఎత్తున ఇంద్రవెల్లి సభకు చేరు కొన్నారు. ఇంద్రవెల్లికి భారీ పో లీసు బాలగాలు సైతం చేరుకు న్నాయి. అదే సమయంలో ఆ దివాసులకు, పోలీసులకు మ ధ్య తోపులాట జరిగింది. ఒక పోలీసుకు గిరిజన మహిళ మ ధ్య మాటా మాటా పెరిగింది. మహిళకు పోలీసుకు మధ్య జరిగిన ఘర్షణలో పోలీసు కా నిస్టేబుల్ గాయపడి ప్రాణాలు విడిచాడు. దీంతో రెచ్చిపోయి న పోలీసులు ఆది వాసులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అధి కారిక లెక్కల ప్రకారం కేవలం 13 మంది ఆదివాసులు మర ణించారు. అనధికారిక లెక్కల ప్రకారం దాని సంఖ్య దాదాపు ఎక్కువగా ఉంది. ఈ ఘటన లో వందలాది మంది గాయప డ్డారు.

### సంస్మరణ సభకు అడుగడు గునా ఆంక్షలు



ఇంద్రవెల్లి సంఘటనలో అసు వులు బాసిన ఇంద్రవెల్లి మృత వీరుల సంస్మరనార్థం ఇంద్రవెల్లి పొలిమేరల్లో 1983 లో గిరిజన రైతు కూలి సంఘం భారీ స్మార క స్తూపాన్ని నిర్మించింది. అదే సమయంలో అజ్ఞాతం జనజీవ న స్రవంతిలోకి ప్రజా గాయకు డు గద్దర్ ద్వారా అప్పటి పీపు ల్స్ వార్ అనుభంద సంస్థ అ యిన గిరిజన రైతు కూలీ సం ఘం ఆధ్వర్యంలో భారీ బహి రంగ సభ నిర్వహించి స్థూపం ను ఆవిష్కరించారు. అప్పటి నుంచి ఎప్రిల్ 20న స్థూపం వద్ద అమర వీరుల సంస్మ రణ సభ నిర్వహించారు. అయితే ప్రజనీకం ఏప్రిల్ 20న ఎలాంటి సంస్మరణ సభ జరుపనీయ కుండా పోలీసులు ఆంక్షలు వి ధించారు. తీవ్ర నిర్భంధాన్ని అ మలు చేసేవారు. ఈ నేపత్యం లో 1986లో గుర్తు తెలియని వ్యక్తులు స్తూపాన్ని డైనమెట్ల తో పేల్చి కూల్చేశారు. దీంతో ఆదివాసుల్లో తీవ్ర నిరాశా ని స్పృహలు పెరిగిపోయి ప్రభు త్వం పై తీవ్ర వ్యతిరేకత వ చ్చింది. స్థూపం పునః నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం పై ఒత్తి డి పెరిగింది. అప్పట్లోనే తెలు గుదేశం పార్టీ నుంచి బోథ్ ఎ మ్మెల్యే గా గెలిచిన గోడం రా మారావు ను కిడ్నాప్ చేసి స్థూ పం నిర్మించాలని పీపుల్స్ వార్ అనుభంద సంస్థ నేతలు డి మాండ్ చేశారు. స్థూపం పునర్ నిర్మాణం చేపట్టక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హె చ్చరిస్తూ గోడం రామారావు తో ప్రభుత్వం కు సందేశం పం పారు. ఈ నేపథ్యంలో 1987 లో ఆలంపల్లి మందుపాతర సంఘటన జరిగింది. ఈ ఘట నలో పలువురు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. వెంట నే ఈ సంఘటన స్థలాన్ని సంద ర్శించిన అప్పటి దివంగత ము ఖ్యమంత్రి ఎన్టీఆర్ ఇక్కడ నెల కొని ఉన్న పరిస్థితులను ఆరా తీసి అడవి బిడ్డల్లో నెలకొని ఉ న్న నిరాశా నిస్పృహలను గమ నించారు. ఇంద్ర వెల్లి స్తూపాన్ని పునర్మించాలని ఆదేశించారు.



వెనుక బడిన ఆదిలాబాద్ జి ల్లాను ఆదర్శ జిల్లాగా ప్రకటిం చారు. గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించా రు. నిరుద్యోగ ఆదివాసీ యు వతకు ఉద్యోగాలు ప్రకటించా రు. అయినా కూడా ఇంద్రవెల్లి అమరవీరుల సంస్మరణ సభ కు ఆంక్షలు యధావిధిగా కొన సాగాయి.

### ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవి ర్భావంతో స్వేచ్ఛ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవి ర్భావంతో కొద్దిగా ప్రజలకు స్వే చ్ఛ లభించింది. కొత్త గా ఏర్పడి న తెలంగాణా ప్రభుత్వం ఇంద్రవెల్లి లో ఆంక్షలను సడలించింది. అమర వీరులకు నివాళులు అర్పించేందుకు ఆదివాసుల కు అవకాశం ఇచ్చింది. కొన్ని ఆంక్ష లు సడలించి స్తూపం వద్ద నివాళులు అర్పించేందుకు ఆ దివాసుల కు స్వేచ్ఛ నిచ్చింది.

### రేవంత్ రెడ్డి చొరవ తో అమరు ల స్తూపం కు మహార్దశ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తో ఇంద్రవెల్లి అమర వీరుల స్తూపం కు మహార్దశ వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి స్థూపం వద్ద స్మృతి వణం నిర్మించి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని ఇచ్చిన హామీ మేరకు అధికారం లోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి ఆ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంద్రవెల్లి స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే కోటి రూపాయల వ్యయంతో స్తూపం చుట్టూ ప్రహరి గోడ నిర్మించారు. స్తూ పం పరిసరాలను అందంగా తీర్చి దిద్దారు. రాబోయే రోజు ల్లో పర్యాటక కేంద్రంగా తీర్చి ది ద్దేందుకు ప్రణాళికలు రూపొం దించారు.

### ఇంద్రవెల్లి అమర వీరుల కు టుంబాలకు ఆర్థిక సహాయం

ఆనాడు ఇంద్రవెల్లి సంఘటన లో అమరులైన కుటుంబాల ను ఆదుకొనున్నారు. ఇప్పటికే వారికి భూమి, ఇల్లు మంజూ రు చేశారు. ఒక్కో కుటుంబానికి రూ 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అం దించాలని నిర్ణయించారు. అం దుకు ఏర్పాట్లు కూడా చేశారు.

### పకడ్బందీగా అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్లు..

ఈ నెల 20న ఇంద్రవెల్లి మండ ల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులకు జి ల్లా కలెక్టర్ రాజార్షి ఆదేశించా రు. బుధవారం ఇంద్రవెల్లి అమ రవీరుల స్తూపం వద్ద సభ ఏ ర్పాట్లను ఐటీడీఏ పీవో ఖు ష్బూ గుప్తా తో కలసి పరిశీ లించారు. సభకు వచ్చే ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంస్మరణ సభ కు జిల్లా ఇన్చార్జి మంత్రి సీత క్క హాజరు కానున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూ ర్ ఏ ఎస్పి కాజల్ సింగ్, చైర్మన్ నాగోరావ్ పలువురు ఆదివాసి సర్మేడీలు, నాయకులున్నారు.

## భూభారతి చట్టం రైతులకు వరం కలెక్టర్ అభిలాష అభినవ్

**లక్ష్మణ చాంద ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు వరం లాంటిదని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం రోజున రత్నాపూర్ కాండ్లి రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. సాదా బైనామాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోం భీమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, నాయకులు సిరిపురం నాగేష్ , బిట్లింగు రజనీకాంత్, పడిగెల మహిపాల్, అశోక్, ఏవో వసంత్ రావు, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకు చెందిన ఓ పోలీస్ అధికారి పేరు వాడుకుంటూ సెటిల్మెంట్లు..?

### అక్రమ దందాల్లో ఆఫీసియల్ మీటింగులట..?

### సామజిక మాద్యమం ద్వారా వెలుగు చూసిన వైనం.?

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 17(చెన్నూరు)** మంచిర్యాల జిల్లాలోని ఓ పోలీస్ కీలక అధికారి తనకు సన్నిహితుడు, ఆయనతో భూ దందాలకు సంబందించి ఆఫీషియల్ మీటింగులు కూడా నిర్వహిస్తారని చెప్పుకుంటూ చెన్నూరు పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు అమాయక ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న వ్యవహారం సామజిక మద్యమం ద్వారా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా చెన్నూరు పట్టణానికి చెందిన పలువురు వ్యక్తులు ఓ ముఠాగా ఏర్పడి భూ భాదితులనే లక్ష్యంగా చేసుకొని, జిల్లాకు చెందిన ఓ పోలీస్ అధికారి పేరు వాడుకుంటూ సెటిల్మెంట్లు నిర్వహిస్తున్నట్లుగా స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలే చెన్నూరు పట్టణానికి చెందిన ఓ బాధితుడు అట్టి ముఠా సభ్యులు ఓ పోలీస్ అధికారి పేరు చెప్పి బెదించిన ఓ వీడియోను సామజిక మాధ్యమంలో విడుదల చేయడం స్థానికంగా దుమారం లేపింది. జిల్లాలోనే ఓ మంచి పోలీసుగా అట్టి అధికారికి పేరున్నప్పటికీ, ఇలాంటి అక్రమార్కులు ఆయన పేరు వాడుతూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు.



వీరి ఆగడాలతో ఏ పాపం తెలియని నిజాయితీ గల పోలీస్ అధికారి ఆరోపణలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంటుందని, వారి స్వలాభాల కోసం పోలీసుల పేరు వాడుతూ అమాయకులను బెదిరించి దందాలు నిర్వహించే ఇలాంటి వారి ఆగడాలను ఉపేక్షించరాదని, ఇప్పటికైనా అధికారులు ఇట్టి విషయమై విచారణ నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## పోషకాహారం అందించడంలో అంగన్వాడీలే కీలకం

### మాధవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ కిష్టంపేట

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 17(చెన్నూర్).** గర్భిణీ స్త్రీలకు, పసి పిల్లలకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ సెంటర్లే కీలకమని కిష్టంపేట సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రోజున ఎల్లక్కపేట అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం, ఎదిగే పిల్లలకు, బాలింతలకు పోషకాహార ప్రముఖ్యతను గూర్చి ఆమె అవగాహన కల్పించారు. అనంతరం పలువురు గర్భిణీలకు శ్రీమంతంతో పాటు పిల్లలకు అన్నప్రాసన, అక్షరాబ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాల గోదాం తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 17, (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు అందించాల్సిన పాఠ్యపుస్తకాల గోదామును గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. 2025- 26 విద్యా సం వత్స రానికి ప్రభుత్వ యాజ మాన్యం పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు హైదరాబాదు నుం చి జిల్లా కేంద్రానికి వస్తున్న దృ ష్ట్యా ఎన్ని పుస్తకాలు వచ్చా యో తెలుసుకోవడానికి, నిలు వ చేసే విధానం ను పరిశీలిం చడానికి మార్కెట్ కమిటీ గో దాంను జిల్లా విద్యాశాఖ అధి కారి ఏనుగు శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. గోదాములో నిలవ ఉంచిన పుస్తకాల జాగ్ర త్త కోసం తగు సలహాలు, సూ చనలు చేశారు. ఈ సందర్భంగా పాఠ్యపుస్తకాల మేనేజర్ వారికి వివరిస్తూ 619720 లో 7995 0 పాఠ్యపుస్తకాలు జిల్లాకు చే రుకున్నాయని, అన్నిపుస్తకాలు వచ్చిన తర్వాత వాటిని వివిధ మండలాలలోని విద్య వనరు ల కేంద్రాలకు చేర్చడం జరుగు తుందని డిఈఓ తెలిపారు. ఆ యన వెంట సిసి రాజేశ్వర్, కూ డా హాజరయ్యారు.

## అధికారులతో సమీక్షా సమావేశం

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో అదనపు డి ఆర్ డి ఓ నాగ వర్ధన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి హామీ కూలీకి పని కల్పించి అలాగే రైతులకు ఉపయోగపడే పనులు మాత్రమే కల్పించాలని అన్నారు. వీటిలో తోటల పెంపకం గురించి అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఏపీవో సరిత, ఎంపీ ఓ అమీర్ ఖాన్ అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంది



**వాంకిడి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి )** వాంకిడి మండలంలోని గణేష్ పూర్ గ్రామంలో మధ్య ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో అక్కడ ఉన్న ప్రజలు 15 రోజుల నుండి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నారు. గణేష్ పూర్ నుండి సోనాపూర్, దొడ్డి గూడా, రోహిణిగూడా , చిచ్చు పల్లి , మచ్చలగూడ గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడంతో రోడ్డు బురాదమయంతో నిండిపోయింది .కావున ఇప్పటికీ 15 రోజులు కాగా పట్టించుకోని మిషన్ భగీరథ సిబ్బంది. చాలావరకు గ్రామాలలో మంచినీటి రాక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న కానీ ఇక్కడ వృధాగా నీళ్లు పోయిన ఎవరు పట్టించుకోవడంలేదని ,భగీరథ ఇన్చార్జిలు సూపర్వైజర్లు , వాళ్ల నిర్లక్ష్యం వల్లనే ఇలా చాలా వృధాగా నీరు పోతున్నాయని, వాళ్లకి ఎన్నిసార్లు చెప్పిన ఈరోజు రేపు పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు చేపిస్తానని చెప్పడం తప్ప చేపించడం లేదని ,కొంచం కూడా మార్పు లేదని అంటున్నారు గ్రామ ప్రజలు.



## ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)** తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కారు తాండూర్ మండలం మేజర్ గ్రామపంచాయతీ తాండూర్ పరిధిలో ప్రభుత్వ దవాఖాన సమీపం లో మహిళలు ఖాళీ బిందెలతో రహదారిపై గురువారం నిరసన వ్యక్తంచేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తాగునీల్లు లేక దాహంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బిందెడు నీటి కోసం ఆమడ దూరం పరుగులు తీస్తున్నామని వేసవి కాలం రాక ముందు నుండే జనవరి నెల నుండే మంచి నీటి కోసం అన్ని వర్గాల ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నామని తాగేందుకు దోసెడు నీళ్లు లేక నెల మూడు నెలల నుంచి ప్రజలందరూ కన్నీరు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నామని బిందెడు నీటి కోసం అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఒకపక్క అధికారులు మరోపక్క నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు మూడు నెలల నుంచి త్రాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు తమ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలోదని మండిపడ్డారు ఎన్ని సార్లు ఫిర్యాదు ఇచ్చినా ఫలితంలేకుండా పోయిందని 15 రోజుల క్రితం బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లిన తమను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వేదన వ్యక్తం చేశారు అధికారులకు చిత్తశుద్ధి ఉంటే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.



## పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని దుర్గా మాత ఆలయ పూజారి, మాజీ ఉప సర్పంచ్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రాథోడ్ సుభాష్, విజయ్ రాథోడ్, సంతోష్ రాథోడ్ ల తండ్రి కీ.శే.రాథోడ్ గణేష్ పూజారి (పెద్దకర్మ) కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆధ్యాత్మిక జీవితాన్ని గడిపిన ఎంతో మందికి ఆదర్శనీయుడని అన్నారు. గణేష్ మహారాజ్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.కార్యక్రమంలో లిమాజీ జడ్పి చైర్మన్ రాథోడ్ జనార్దన్,%జుఖఎం% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ జడ్పీటీసిలు బ్రీజులాల్, రూపావతి జ్ఞానోబా పుష్కర్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్, మాజీ సర్పంచ్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

## క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు నూతన ఎస్సై రెహమాన్ మాలిక్

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** వ్యక్తులు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై రెహమాన్ మాలిక్ అన్నారు. శాంతి భద్రతల విషయంలో మండల పాత్రికేయులతో మాట్లాడారు. ఎవరైనా వ్యక్తులు క్రిమినల్ ఆక్టివిటీస్ కు పాల్పడిన, సమాజంలోని పౌరుల హక్కులకు భంగం కలిగించేలా ప్రయత్నించిన వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాలిక్ రెహమాన్ ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రోజున పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోలి గంగాధర్, పాత్రికేయులు జడ్డి శ్రీనివాస్, గుజ్జారి ఈశ్వర్, జడ్డి మహేష్, కొరుకొప్పుల రాజాగౌడ్, ముత్యం, శేఖర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, కర్ణ పండుగల వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.